


TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ

# శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 120 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 06 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

### మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ...మీ అనుభవాన్ని

## పేదల కోసం ఉపయోగించండి

### బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

- మూసీ ప్రక్షాళన చేపట్టిన రేవంత్ ప్రభుత్వం
- మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ సర్కారు అండగా ఉంటుందన్న సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ బఫర్ జోన్ లో ఉన్నవాళ్లు ఆందోళన చెందవద్దని సూచన
- సూచనలు, సలహాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి



శాసనసభ / హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల ఆక్రమణలు, మూసీ నది పరీవాహక ప్రాంతంలో ప్రక్షాళనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో దృష్టిసారించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, మూసీ పరీవాహక ప్రాంతంలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారు, ఇప్పుడు తమ ఇళ్లను కోల్పోనున్నారు. వారిలో నెలకొన్న ఆందోళనలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మూసీ బఫర్ జోన్ లో ఉన్నవాళ్లు ఆందోళన చెందవద్దని సూచించారు. మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరదల నుంచి రక్షించేందుకే మూసీ ప్రక్షాళన చేపడుతున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులకు రూ.10 వేల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

మిగతా »»2లో

## రూ.13.40 కోట్లతో

### తిరుమలలో వకుళమాత వంటశాల...





- వకుళమాత వంటశాల ద్వారా రోజుకు 1.25 లక్షల మందికి ఆహారం
- తిరుమలలో ప్రక్షాళన ప్రారంభించామన్న చంద్రబాబు
- భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు అందిస్తామని వెల్లడి

ఢిల్లీ / శాసనసభ : తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను సీఎం చంద్రబాబు నేడు ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించ డం ఆనందంగా ఉందని తెలిపారు. రోజుకు 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చని వెల్లడించారు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు.

### ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు

## అగ్రనేత నంబళ్ల కేశవరావు...?

### 36 మంది నక్సల్స్ మృతి



- మావోయిస్టులకు చరిత్రలోనే అతి పెద్ద ఎదురుదెబ్బ
- దండకారణ్యంలో భారీ ఎన్ కౌంటర్
- మృతుల వివరాలు వెల్లడించాలంటూ ఏపీ పౌర హక్కుల సంఘం డిమాండ్

శాసనసభ / హైదరాబాద్ : మావోయిస్టు పార్టీ చరిత్రలోనే అత్యంత భారీ నష్టం జరిగింది. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో నిన్న 33 మంది మావోయిస్టులు మృతి చెందగా... ఇవాళ మరో ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. దాంతో, మరణించిన మావోయిస్టుల సంఖ్య 36కి పెరిగింది. నిన్న మధ్యాహ్నం నుంచి దంతెవాడ-నారాయణపూర్ సరిహద్దుల్లోని దండకారణ్యంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

మిగతా »»2లో

## సినీ ప్రముఖులపై

## మంత్రి పొన్నం అసహనం

- బలహీన వర్గాల మహిళా మంత్రి ఒంటరి కాదు
- మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నాక సినిమా వాళ్లు స్పందించడం సరికాదు.




శాసనసభ / హైదరాబాద్ : సహచర మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న తరువాత కూడా సినీ పరిశ్రమకు చెందిన పలువురు స్పందించడంపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. బలహీన వర్గాల మహిళా మంత్రి కొండా సురేఖ ఒంటరి కాదు అని హెచ్చరించారు. ఇవాళ గాంధీభవన్‌లో చిట్ చాట్ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఆమె స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నారన్నారు. ఆ తరువాత కూడా పలువురు స్పందించడం సరియైనది కాదన్నారు.

మిగతా »»3లో

### రైతుల ఖాతాల్లో

## కిసాన్ సమ్మాన్ నిధులు..

### ప్రారంభించిన ప్రధాని మోదీ



ఢిల్లీ / శాసనసభ : ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే.

మిగతా »»2లో

### మూసి వెనక దాక్కున్న

## ముసుగు దొంగ ఎవరు?

### మూసీ బ్యూటిఫికేషన్ పేరిట రూ. 1,500,000,000 కోట్ల లూటిఫికేషన్ కి తెరతీసిన ఘనుడు ఎవరు?



- రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరని ప్రశ్న
- పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? అని విమర్శ

శాసనసభ / హైదరాబాద్ : రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతు రుణమాఫీని ఎగ్గొట్టిన ప్రభుత్వం... మూసీలో మురికి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... రైతులను మోసం చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు. "మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు? రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు? రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు? మహిళలకు వంద రోజుల్లోనే నెలకు 2,500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు? అవ్వ, తాతలకు నెలకు 4,000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు? ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు? మూసీ బ్యూటిఫికేషన్ పేరిట రూ. 1,500,000,000 కోట్ల లూటిఫికేషన్ కి తెరతీసిన ఘనుడు ఎవరు?

మిగతా »»2లో

### మాది ఎంప్లాయ్

## ఫ్రెండ్లీ ప్రభుత్వం..

### ప్రతి ఉద్యోగికి భరోసా కల్పిస్తాం..

శాసనసభ / హైదరాబాద్ సచివాలయంలో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సర్వీసెస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం జరిగింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పంచాయత్ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రెటరీ



లోకేష్ కుమార్, కమిషనర్ అనితా రామ చంద్రన్, స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

## పరువు నష్టం కేసు..

### రాహుల్ గాంధీకి పుణె కోర్టు సమన్లు

ఢిల్లీ / శాసనసభ :పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పుణె ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. గతేడాది లండన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ వినాయక్ దామోదర్ సావర్కర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ పరువు నష్టం దావా దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే, దీనికి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఈ కేసు గత నెలలో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్



కోర్టు నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు బదిలీ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు అక్టోబర్ 23న హాజరుకావాలని కోరుతూ రాహుల్‌కు సమన్లు జారీ చేసింది.

మిగతా »»2లో

### హర్యానాలో గెలుపెవరిదో

## తేల్చేసిన ఇండియా టుడే ..!

ఢిల్లీ / శాసనసభ : హర్యానా అసెంబ్లీకి ఇవాళ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనం తీర్పు ఎలా ఉండబోతోందన్న దానిపై జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే- సీఓటర్ తో కలిసి నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో హర్యానాలో ఎన్నికలు ఏకపక్షంగా సాగినట్లు తేలిపోయింది. అధికారంలో ఉన్న బీజేపీకి, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మధ్యే ప్రధాన పోరు సాగినట్లు ఎగ్జిట్ పోల్ అంచనాల్లో తేలింది.




మిగతా »»2లో

శాసనసభ

ఆదివారం 06 అక్టోబర్ - 2024

( మొదటి పేజీ తరువాయి )

## రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధులు.. ప్రారంభించిన ప్రధాని మోదీ

తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు.

## ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబళ్ల కేశవరావు...?

మరణించిన మావోయిస్టులంతా పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందినవారని తెలుస్తోంది. మృతుల్లో మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబళ్ల కేశవరావు, దండకారణ్య రాష్ట్ర కమిటీ సభ్యులు తక్కల్లపల్లి వాసుదేవరావు ఉన్నట్టు భావిస్తున్నారు. వీరిద్దరూ సుదీర్ఘకాలంగా మావోయిస్టు ఉద్యమంలో కొనసాగుతున్నారు. వివిధ స్థాయిల్లో పనిచేసిన వీరిపై భారీ రివార్డులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, మృతుల వివరాలను వెంటనే వెల్లడించాలని ఏపీ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది.

## హర్యానాలో గెలుపెవరిదో తేల్చేసిన ఇండియా టుడే ..!

హర్యానా అసెంబ్లీ మొత్తం 90 సీట్లు ఉన్నాయి. వీటిలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 50-58 సీట్లు గెల్చుకోబోతోందని ఇండియా టుడే-సీఓటర్ ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. రెండో స్థానంలో ఉన్న బీజేపీకి కేవలం 20-28 సీట్లు మాత్రమే దక్కే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇతరులకు మాత్రం 10-14 సీట్లు వస్తాయని వెల్లడించింది. జేజేపీ కూటమికీ, ఐఎన్ఎల్డీ కూటమికీ ఒక్క సీటు కూడా దక్కే అవకాశం లేదని ఈ ఎగ్జిట్ పోల్ తెలిపింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు నాడిపై ఇవాళ పలు ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. వీటన్నింటిలోనూ కాంగ్రెస్ పార్టీదే ఆధిపత్యమని తేలింది. అధికార బీజేపీకి రెండో స్థానం తప్పదని వెల్లడైంది. రాష్ట్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీపై ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉందని ఎగ్జిట్ పోల్ ఫలితాలు చెబుతున్నాయి. అలాగే రైతులు, రెజ్లర్లు, సైనికుల నిరసనల ప్రభావం ఎన్నికలపై తీవ్రంగా ఉన్నట్లు కూడా తేలింది. దీంతో బీజేపీకి ఇవన్నీ శాపంగా పరిణమించబోతున్నాయి.

## మూసి వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు?

బతుకమ్మ అంటే గిట్టదా.. పట్టదా ఈ ముఖ్యమంత్రికి? ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురావట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశు భ్రంగా వుంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కా చెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాల్నా? బ్లీచింగ్ పౌడర్ కొనడానికి.. చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి పంచాయతీల్లో! రాష్ట్ర పండుగను నిర్వహించుకునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం? ప్రకృతిని పూజించే విశిష్ట పండుగను.. స్వచ్ఛమైన పరిసరాల్లో జరుపుకునే భాగ్యం కూడా లేదా మహిళలకు? బతుకమ్మ చీరలను రద్దు చేసారు. ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## మాది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం.. ప్రతి ఉద్యోగికి భరోసా కల్పిస్తాం..

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. బోర్డు మీటింగ్ పదేళ్లుగా నిర్వహించకపోవడం పట్ల మంత్రి సీతక్క విస్మయ వ్యక్తం చేశారు. పదేళ్లుగా మీటింగ్ నిర్వహించకపోతే ఉద్యోగుల సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఎస్ఆర్‌డీఎస్ లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ద్ధతిలో 3700కు పైగా ఉద్యోగులు ఉన్నట్లు సీతక్క తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు సుబ్బార్డనేట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం తమదని.. ఉద్యోగుల సంతోషంగా ఉంటేనే క్రియాశీలకంగా పని చేయగలుగుతారని మంత్రి సీతక్క అన్నారు. "అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు ఉద్దేశాలు ప్రజలకు చేరుతాయి. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రజలు ప్రభుత్వానికి ఆయువు పట్టు లాంటిది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ప్రజల జీవన ప్రమాణాలను పెంచే శాఖ మనది. అందుకే వీలైనంత మేర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం. ఉద్యోగులకు భరోసా కల్పించేలా చర్యలు చేపడతాం. ఉద్యోగి కుటుంబానికి భరోసా కల్పిస్తాం. ఉద్యోగికి దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పిస్తాం . ఎస్ఆర్‌డీఎస్ ఉద్యోగికి రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వ ఉద్యోగి వలె ప్రయోజనాలు కల్పించేందుకు ప్రయత్నిస్తాం. ఏండ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. ఉద్యోగులకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను అందజేస్తాం. దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆర్థిక శాఖ ఆమోదం తీసుకుంటాం. అంతా చిరు ఉద్యోగులే.. వారిని కాపాడాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది." అని పేర్కొన్నారు.

## పరువు నష్టం కేసు.. రాహుల్ గాంధీకి పుణె కోర్టు సమన్లు

సత్య సావర్కర్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆరోపణలకు వ్యతిరేకంగా సమన్లు జారీ చేసినట్లు తెలిపారు. పరువు నష్టంపై భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 500 ప్రకారం రాహుల్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు.

## హైడ్రా చట్టబద్ధత ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం: గెజిట్ విడుదల




**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రేవంత్ రెడ్డి సర్కారు మున్సిపల్ చట్టంలో మార్పులు చేసింది. ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. హైడ్రాకు చట్టబద్ధతను కేబినెట్ ఆమోదించిన నేపథ్యంలో ఆర్డినెన్స్ పై సంతకం కోసం రాజ్‌భవన్‌కు పంపింది. హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ కి విస్తృతాధికారాలు కల్పిస్తూ రాష్ట్ర సర్కార్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు శనివారం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అంతకుముందు హైడ్రా ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. పురపాలక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివత్తి చేయడంతో తాజాగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా నిలవనుంది. జీహెచ్ఎంసీ చట్టంలో సవరణకు గవర్నర్ ఆమోదం తెలపగా, జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బి) సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. కాగా, చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను హైడ్రా ఇటీవల కూల్చివేసిన విషయం తెలిసిందే. దీంతో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు హైడ్రా చట్టబద్ధతపై హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా, గవర్నర్ ఆమోదం లభించడంతో అసెంబ్లీలో ఆమోదం తెలిపి హైడ్రాకు చట్టబద్ధతను పూర్తిస్థాయిలో తీసుకురానున్నారు. కాగా, హైదరాబాద్ నగర పరిధిలో నీటి వనరులు, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలను కాపాడే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. జులై 19న హైడ్రాను జీవో ఎంఎస్ 99 ద్వారా ఏర్పాటు చేశారు. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. ఆ తర్వాత హైడ్రాకు క్రమంగా అధికారాలను పెంచుకుంటూ వచ్చింది ప్రభుత్వం. హైడ్రాకు ప్రత్యేక అధికారాలతోపాటు సిబ్బందిని కూడా పెద్ద ఎత్తున నియమించింది. తాజాగా, గవర్నర్ ఆమోదంతో హైడ్రా.. అక్రమ నిర్మాణాలపై మరింత దూకుడును ప్రదర్శించే అవకాశం ఉంది.

## మూసీ నిర్వాసితులకు అండగా సర్కార్

### - విద్య, ఉపాధి కల్పన కోసం ప్రత్యేక కమిటీ



**శాసనసభ / హైదరాబాద్:** మూసీ నది నిర్వాసిత కుటుంబాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి - విద్య, ఉపాధి కల్పన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు - సెర్ప్ సీఈవో ఛైర్మన్‌గా 14 మంది సభ్యులతో జీవనోపాధి కమిటీ ఏర్పాటు మూసీ నది ప్రక్షాళనలో భాగంగా నిర్వాసిత కుటుంబాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే నది గర్భంలో నివాసాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రెండు పడకల గదుల ఇళ్లను కేటాయిస్తున్న ప్రభుత్వం, విద్య, ఉపాధి కల్పన కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సెర్ప్ సీఈవో ఛైర్మన్‌గా, జీహెచ్ఎంసీ కమిషనర్ వైస్ ఛైర్మన్‌గా 14 మంది సభ్యులతో జీవనోపాధి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ దాన కిషోర్ మెంబర్ కన్వీనర్‌గా ఉన్న ఈ కమిటీలో మైనార్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖతోపాటు పాఠశాల విద్య కమిషనర్, తెలంగాణ గురుకుల పాఠశాలల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ కమిటీలోని సభ్యులు తమ తమ శాఖలకు సంబంధించిన కార్యాచరణను రూపొందించి 30 రోజుల్లోగా ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. నిర్వాసితుల కోసం హెల్ప్ డెస్క్‌లు : ఆరేళ్ల పిల్లలకు సమీపంలోని అంగన్ వాడీల్లో ప్రవేశాలు కల్పించడం, మహిళా స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించడం కమిటీ బాధ్యతలుగా ఉత్తర్వుల్లో పేర్కొంది. జీహెచ్ఎంసీలోని యూసీడీ విభాగం ద్వారా జీవనోపాధి కోసం సర్వే చేయడం, మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీలు సులభతరం చేయడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల సహకారంతో వివిధ సంక్షేమ పథకాల కోసం అర్హులైన వారిని గుర్తించడం, విద్యార్థులకు వారి సమీపంలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ సంక్షేమ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించేలా చూడటం కమిటీ బాధ్యతలుగా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే నిర్వాసితులకు ఎప్పటికప్పుడు సహాయంగా ఉండేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడం, పౌర సమాజంతో కమిటీ సంప్రదింపులు జరుపుతుండటం చేయాలని ప్రభుత్వం సూచించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళన చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నదీ గర్భంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తోంది. ఓవైపు కూల్చివేతలు కొనసాగగా మరోవైపు మార్కింగ్ చేసిన ఇళ్లలోని పలు కుటుంబాలు హుటాహుటినా సామగ్రిని సర్దుకొని వారికి కేటాయించిన రెండు పడకల గదుల ఇళ్లకు వెళ్లిపోయారు. ప్రతిపక్షాలు సైతం మూసీ నది ప్రక్షాళన చేయకూడదని ఆందోళన వ్యక్తం చేశాయి. మూసీ నది ప్రక్షాళన వల్ల పేద కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోతారని మండిపడ్డాయి.

( మొదటి పేజీ తరువాయి )

## తిరుమలలో రూ.13.40 కోట్లతో వకుళమాత వంటశాల... ప్రారంభించిన సీఎం చంద్రబాబు

"ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది... ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు, మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత క్రమబద్ధీకరణ చేస్తాం. క్యూ లైన్ల నిర్వహణను కూడా రిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు" అని సీఎం అన్నారు. భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలుటీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం... రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. ఇక్కడ అటవీపరంగా జీవ వైవిధ్యానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. తిరుమల ఎప్పుడూ భక్తులకు దివ్య క్షేత్రంగా ఉంటుంది. భక్తుల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వరస్వామిని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు... ఆ ఎకో సిస్టం కాపాడతాం. ఆ విషయంలో రాజీ పడేది లేదుశ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదు. ముడిసరుకుల నుండి, ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు... దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది... అని చంద్రబాబు వివరించారు.

## కూల్చివేతలకు చిన్న బ్రేక్ ఇచ్చిన హైడ్రా

### - డిసెంబర్ నాటికి ఆ చెరువుల సుందరీకరణ!



**శాసనసభ / హైదరాబాద్:** హైదరాబాద్‌లోని ప్రతి చెరువు చరిత్ర వెలికి తీయనున్న హైడ్రా - డిసెంబరు నాటికి కొన్ని చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయం నెల రోజుల పాటు కూల్చివేతలకు విరామం ఇచ్చిన హైడ్రా, ఈ సమయంలో మహానగరం పరిధిలోని ప్రతి చెరువు చరిత్రను వెలికి తీయాలని నిర్ణయించింది. ఇందులో సుమారు 200 మంది అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. దీనికి అత్యాధునిక వ్యవస్థలను ఉపయోగించనున్నారు. భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణంలో అక్రమాలు చోటు చేసుకుండా రియల్ టైం లొకేషన్ వ్యవస్థనూ అందుబాటులోకి తేవడానికి హైడ్రా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కూల్చిన చెరువులను తిరిగి పునరుద్ధరించడానికి హైడ్రా ప్లాన్ చేస్తోంది. మరోవైపు ఇప్పటికే కూల్చివేతలు చేపట్టిన చెరువుల సుందీరకరణను పనులను ఈ వారంలో మొదలు పెట్టాలని నిర్ణయించింది. డిసెంబర్ నెలాఖరు నాటికి కొన్ని చెరువుల సుందరీకరించి, సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని అనుకుంటున్నారు. వారి వల్లే నగరంలో ఆక్రమణలు : నగరంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ ఎలాంటి పరిశీలనలు చేయకుండా భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతోనే అక్రమాలు జరుగుతున్నాయని తేలింది. ఒక సర్వే నంబర్‌ను తీసుకుని, మరో సర్వే నంబరులో భవనాలు నిర్మిస్తున్న విషయం హైడ్రా గుర్తించింది. ఇలాంటివి పునరావృత్తం కాకుండా రియల్‌టైం లొకేషన్ వ్యవస్థను తీసుకురావడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఒక సర్వే నంబర్‌ను కొడితే, దాని ఫొటోతో సహా క్షేత్రస్థాయిలో కో-ఆర్డినేట్స్ అధికారులకు తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అక్రమ రిజిస్ట్రేషన్లు జరగకుండా నిరోధించవచ్చని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 185, హెచ్ఎండీఏ పరిధిలో 3500 చెరువులు ఉన్నాయి. వీటిలో చాలా వరకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించలేదు. కొన్నింటికి ప్రాథమికంగా నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పుడు చెరువులన్నింటి చరిత్రను బయటకు తీస్తున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ఉపగ్రహ చిత్రాలతో ప్రస్తుతం ఉన్న చెరువులను సరిచూస్తుంది. ప్రతి చెరువులో 60 శాతం ఆక్రమణకు గురైనట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. ఎఫ్టీఎల్ పరిధిలో రెండు పెద్ద భవనాలు : మూసాపేటలో చెరువును ఓ నిర్మాణ సంస్థ సీఎస్ఆర్ కింద అభివృద్ధి చేయడానికి తీసుకుని ఎఫ్‌టీఎల్‌ను మార్చేశారని అంటున్నారు. బాచుపల్లిలో ఓ నిర్మాణ సంస్థ ఏకంగా చెరువు ఎఫ్‌టీఎల్‌లోనే రెండు పెద్ద టవర్లు నిర్మించినట్లు తేల్చారు. క్షేత్రస్థాయిలో ఈ సమాచారాన్ని అంతటిని సేకరించి అన్ని ఆధారాలతో ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని యోచిస్తున్నారు. నోటీసులు ఇచ్చిన వారికి కొంత గడువు ఇచ్చాకే కూల్చివేతలు చేపట్టాలని నిర్ణయించింది.

## బియ్యం ఎగుమతిపై ఫిలిప్పీన్స్ తో చర్చలు జరుపుతున్నాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- తెలంగాణలో ధాన్యం దిగుబడి గణనీయంగా పెరిగిందన్న ఉత్తమ్
- నాణ్యత కూడా మెరుగైందని వెల్లడి
- దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేసే అవకాశం



**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణలో ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరిగాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఫిలిప్పీన్స్ దేశానికి తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులు చేయాలని భావిస్తున్నామని తెలిపారు. ఇవాళ ఫిలిప్పీన్స్ వ్యవసాయ, ఆహార శాఖ మంత్రి రోజేర్స్ తో ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. గత కొంతకాలంగా భారత్ నుంచి ఫిలిప్పీన్స్ కు బియ్యం ఎగుమతులు జరగడంలేదన్న విషయం ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. నాణ్యతా పరమైన అంశాల కారణంగానే భారత్ నుంచి బియ్యం దిగుమతి చేసుకోవడంలేదని ఫిలిప్పీన్స్ మంత్రి ప్రస్తావించినట్టు తెలుస్తోంది. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ... తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడమే కాకుండా, బియ్యం నాణ్యత కూడా మెరుగైందని వివరించారు. త్వరలోనే ఫిలిప్పీన్స్ కు తెలంగాణ నుంచి దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు చేసే అవకాశం ఉందని చెప్పారు.

( మొదటి పేజీ తరువాయి )

## మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ... మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి: బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

"పాలనలో తమకు పదేళ్ల అనుభవం ఉందని బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోంది. మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ, మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి... రండి, అందరం కూర్చుని మాట్లాడుదాం... పేదల కోసం ఏం చేయగలమో చర్చిద్దాం. జీవితాంతం కష్టపడిన సొమ్ముతో కొనుక్కున్న ఆస్తి కోల్పోతే పేదలకు తప్పకుండా దుఃఖం ఉంటుంది... ఆ విషయం నాకు తెలియదా? భూమి బద్దలై చచ్చిపోతే బాగుండు అనేంతగా పేదలకు బాధ ఉంటుంది. 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నాను... పేదల బాధ ఎలా ఉంటుందో తెలియకుండానే ఇంత దూరం వచ్చానా? ఇప్పుడు ఫాంహౌస్ లను కాపాడుకునేందుకు పేదలను రెచ్చగొడుతున్నారు. పేదలను రెచ్చగొట్టడం కాదు... ఆక్రమణలపై ఏం చేద్దామో సూటిగా చెప్పండి" అంటూ బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ.1,500 కోట్లు ఉన్నాయని, బీఆర్ఎస్ చేసిన దోపిడీలో 10 శాతం తిరిగి ఇచ్చినా పేదలు బాగుపడతారని పేర్కొన్నారు.

శాసనసభ
ఆదివారం 06 అక్టోబర్ - 2024

## ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా

# బీఆర్ఎస్ మొసలి కన్నీరు.

- రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదు
- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సీతక్క
- మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డి



















**తుర్కయంజాల్ /శాసన సభ :** గడ్డ అన్నారం మార్కెట్ కు మంచి పేరుఉందని, నూతన పాలకవర్గం కష్టపడిపనిచేయాలని మహిళా శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బాట సింగారంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు పాల్గొన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా భాస్కరా చారి లతోపాటు ఇతర పాలకవర్గ సభ్యులు ముఖ్య అతిథుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి సీతక్క, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణలు మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై ఫైట్ చేసిన చిలుక మధుసూదన్ రెడ్డి కి చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు మరింత ఉపయోగపడేలా ఈ మార్కెట్ ను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు.కాంగ్రెస్ రైతు సంక్షేమ పథకాలను ఎప్పుటికప్పుడు రైతులు చేరుకునేలా నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు. ప్రధాని మోదీ రైతులకు నల్ల చట్టాలను అమలు చేస్తే కేసీఆర్ మద్దుతు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు పట్టించుకోలేదు.కనీసం సన్నవడ్లకు బోనస్ఇవ్వలేదన్నారు . ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయలేదు. ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా రైతుల కోసం బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతుందన్నారు . రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదు అని వేలకోట్ల రూపాయల ఋుణ మాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు రోడ్ల మీద పడి ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్న గత పది సంవత్సరాల కాలంలో రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకోవడం బిఆర్ఎస్ నాయకులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతుల కొండగా నిలబడిందని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, అది చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తుందని, ఇష్టమైన వారే ఉచిత బస్సు ప్రయాణాలు చేస్తారని, నచ్చని వారు ఉచిత బస్ సౌకర్యాన్ని వినియోగించుకోకున్న వచ్చే నష్టమేమీ లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవసాయ మార్కెట్ ప్రాంగణాన్ని నెలకు 70 లక్షల అద్దె చెల్లిస్తూ నడిపించిందని తెలిపారు. కోహెడలో వ్యవసాయ మార్కెట్ కు కేటాయించిన భూమిలో అత్యాధునిక హంగులతో, అన్ని రకాల సదుపాయాలతో సొంత భవనాన్ని వచ్చే రోజుల్లో నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి యెగ్గే మల్లేశం, బుగ్గవరపు దయానంద్ గుప్తా, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,టె స్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ లు పండుగల జయశ్రీ రాజు, మరి నిరంజన్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కెనడాలో వెయిటర్ జాబ్ కోసం క్యూ కట్టిన వేలాది మంది భారత విద్యార్థులు



**శాసన సభ నెట్ వర్క్ :** ఓ రెస్టారెంట్‌లో ఉద్యోగాల కోసం వందలాది మంది భారతీయ విద్యార్థులు క్యూ కట్టారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కెనడాలోని తందూరి ఫ్లేమ్ అనే రెస్టారెంట్‌లో ఉద్యోగ ఇంటర్వ్యూ కోసం వేలాది మంది విద్యార్థులు చేరుకున్నారు. వారిలో ఎక్కువ మంది భారతీయులు వేచి ఉన్నారని చూపిస్తున్న వీడియో వైరల్ అవుతోంది. వెయిటర్లు, ఇతర సేవా సిబ్బంది ఉద్యోగాల కోసం వారంతా ఇంటర్వ్యూలకు వచ్చారు

## లబ్ధిదారులను వెక్కిరిస్తున్న పూర్తికాని నెల్వలపల్లి రెండు పడకల గదులు

- వికలాంగుడిని ఉండడానికి ఇల్లు లేదు పూర్తి చేసి ఇవ్వండి
- కోనేటి హనుమయ్య వికలాంగుడు నెల్వలపల్లి గ్రామం





**చింతపల్లి, అక్టోబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం నిరుపేదలకు అందని ద్రాక్ష గానే మిగిలిపోయింది. ఇండ్ల నిర్మాణాల పనులు ఆగిపోయి చాలా కాలం గడుస్తుంది. చింతపల్లి మండలం నిల్వలపల్లి గ్రామంలో గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పట్లో శంకుస్థాపన చేశారు.ఈ నిర్మాణాలు కేవలం పిల్లర్లు, స్లాబ్ కొంతవరకు గోడల వరకే పనులు పూర్తిచేసుకుని లబ్ధిదారులను వెక్కిరిస్తున్నాయి. పైకప్పు పూర్తయిన వాటిలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని తెలుస్తోంది. పని పూర్తి కాలేదు కనుక మందుబాబులు ఈ ప్రాంతంలో దావతులు చేసుకుంటున్నారని కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు పూర్తి కావడం లేదని ఈవిషయంపై దృష్టి సారించకపోవడం ఏందని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, నెల్వలపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు కోనేటి హనుమయ్య అంటున్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు పూర్తిచేసి ఇవ్వాలంటున్నాడు.ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలి, లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ ను డిమాండ్ చేశారు.

## వేములవాడలో నేతన్నలకు యారన్ డిపో మంజూరు



**శాసనసభ / హైదరాబాద్:** ఎన్నో ఏళ్లుగా సిరిసిల్ల నేతన్నలు ఎదురు చూస్తున్న యారన్ డిపోకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రభుత్వం జీవో నంబరు 18 ద్వారా యారన్ డిపోను రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంగా మంజూరు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. దీని కోసం రూ. 50 కోట్ల నిధులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. సిరిసిల్లలో 35 వేల మరమగ్గాలు ఉండగా ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మంది కార్మికులు లబ్ధి పొందుతున్నారు. నల్లగొండ జిల్లా నిడమనూరు, హనుమకొండ జిల్లా ఆత్మకూర్, నారాయణపేట జిల్లా కోస్గి మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించినట్లు ఆయన చెప్పారు. వీటితో ఇప్పటివరకు 81 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాల నియామకం పూర్తయినట్లు తుమ్మల వెల్లడించారు.

( మొదటి పేజీ తరువాయి )

## సినీ ప్రముఖులపై మంత్రి పొన్నం అసహనం

మొన్న బీజేపీ, ఇవాళ బీఆర్ఎస్ పార్టీలు రైతుల కోసం ఆందోళన చేశారంటే తాము ముందు నుంచి అనుకున్నట్లుగానే ఒకరి తరువాత ఒకరు రైతుల కోసం ఆందోళన చేశాయంటే, ఆ రెండు పార్టీలు ఒకటేనని ఆరోపించారు. రాష్ట్రంలో వరద నష్టం రూ.10 వేల కోట్లు జరిగితే కేంద్రం కేవలం రూ.400 కోట్లు ఇచ్చిందని మంత్రి పొన్నం అసంతృప్తి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారం నుంచి దిగిపోయే సమయానికి రూ.40 వేల కోట్ల విలువైన బిల్లులు పెండింగ్ పెట్టిందని ఆరోపించారు. బతుకమ్మ చీరలకు కూడా బకాయి పెట్టి పోయినట్లు విమర్శించారు.ఆర్థిక ఇబ్బందులను అధిగమించి హామీలను నెరవేరుస్తాం : ఈ పది నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ ప్రజా ప్రభుత్వం పాలన విజయవంతంగా కొనసాగిందని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నిర్మాణాత్మక అభివృద్ధిని చేసుకుంటూ పోతున్నట్లు వివరించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల సమస్యలపై సీఎంతో చర్చించినట్లు మంత్రి పొన్నం తెలిపారు. సమస్యల పరిష్కారానికి సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని అన్నారు. గురుకుల స్కూళ్లలో చాలా వాటికి సొంత భవనాలు లేవన్న మంత్రి, మెస్, డైనింగ్ హాళ్లకు గ్రీన్‌ఛానెల్ ద్వారా నిధులివ్వాలని కోరినట్లు తెలిపారు. గురుకుల స్కూళ్లలో పాములు, దోమలు లేకుండా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.

# 18న ఖడ్గం రీ-రిలీజ్




కృష్ణవంశీ దర్శకత్వంలో శ్రీకాంత్, ప్రకాశ్రాజ్, శివాజీ రాజా, రవితేజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'ఖడ్గం'. 22 ఏళ్ళ తర్వాత ఈ సినిమా రీ-రిలీజ్కి రెడీ అవుతోంది.ఈ నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో దర్శకులు కృష్ణవంశీ మాట్లాడుతూ, 'మాకు ఈ సినిమా తీయడంలో సహాయం చేసిన నిర్మాత మధు మురళికి ధన్యవాదాలు. భారతీయ జెండా ఒక ఖడ్గం అనే ఉద్దేశంతో ఈ సినిమాకి ఆ టైటిల్ పెట్టి సినిమా తీశాం. ఈ సినిమాకి సహకరించిన నటీనటులందరికీ థ్యాంక్స్' అని చెప్పారు. 'జనరేషన్స్ మారినా పేట్రియాటిక్ ఫిల్మ్స్ అన్నింటిలో 'ఖడ్గం' గొప్ప చిత్రం.ఈ సినిమాలో నిర్మాత మధు మురళి నన్ను వద్దు అన్నారు. కానీ వంశీ ధైర్యం చేసి ఆయన్ని ఒప్పించి, నన్ను సినిమాలోకి తీసుకున్నారు. నా లైఫ్లో ఈ సినిమాని మర్చిపోలేను. ఈ సినిమా మళ్ళీ రిలీజ్ అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది' అని హీరో శ్రీకాంత్ అన్నారు.షఫీ మాట్లాడుతూ, 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో చదివి ఏడేళ్లుగా వెయిట్ చేస్తున్న సమయంలో నాకు దొరికిన అవకాశం 'ఖడ్గం'. ఈ సినిమాలో అవకాశం ఇచ్చి నా వనవాసంకి ఎండ్ చెప్పడానికి కారణమైన కృష్ణవంశీకి కృతజ్ఞతలు' అని తెలిపారు. 'నిర్మాత మధు మురళికి స్పెషల్ థాంక్స్. ఇటీవలే 'మురారి' పండుగ చేసుకున్నాం. ఇప్పుడు 'ఖడ్గం' రీ రిలీజ్ అవుతుంది. నాకు చాలా సంతోషంగా ఉంది' అని శివాజీ రాజా చెప్పారు.

## షార్ట్ బ్రేక్ ఇచ్చిన లారెన్స్! అదిరిపోయే ప్లాన్ రెడీ..



వరుస ఫెయిల్యూర్స్ తరువాత షార్ట్ బ్రేక్ ఇచ్చిన లారెన్స్ ఇప్పుడు స్పీడు పెంచారు. వరుస లు కమిట్ అవుతూ జోరు చూపిస్తున్నారు. హిట్ ఫార్ములాను రిపీట్ చేయటంతో పాటు కొత్త జానర్స్ కూడా ట్రై చేస్తున్నారు.కాంచన సిరీస్లో బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చిన లారెన్స్, ఈ మధ్య సక్సెస్ విషయంలో తడబడుతున్నారు. లాస్ట్ ఇయర్ రిలీజ్ అయిన రుద్రన్, చంద్రముఖి 2, జిగర్తాండ డబుల్ఎక్స్ ఫెయిల్ అవ్వటంతో షార్ట్ బ్రేక్ తీసుకున్నారు.వరుస ఫెయిల్యూర్స్ తరువాత షార్ట్ బ్రేక్ ఇచ్చిన లారెన్స్ ఇప్పుడు స్పీడు పెంచారు. వరుస లు కమిట్ అవుతూ జోరు చూపిస్తున్నారు.హిట్ ఫార్ములాను రిపీట్ చేయటంతో పాటు కొత్త జానర్స్ కూడా ట్రై చేస్తున్నారు. కాంచన సిరీస్లో బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చిన లారెన్స్,లాస్ట్ ఇయర్ రిలీజ్ అయిన రుద్రన్, చంద్రముఖి 2, జిగర్తాండ డబుల్ఎక్స్ ఫెయిల్ అవ్వటంతో షార్ట్ బ్రేక్ తీసుకున్నారు.ఈ ఏడాది రిలీజ్లు లేకపోయినా.. నెక్స్ట్ ఇయర్ను జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్నారు లారెన్స్. యాక్షన్ థ్రిల్లర్గా రూపొందుతున్న అధిగారంతో పాటు,తనకు బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చిన కాంచన సిరీస్లో దుర్గ చేస్తున్నారు. ఈ రెండు లు లైన్లో ఉండగానే మరో క్రేజీ ప్రాజెక్ట్ను పట్టాలెక్కిస్తున్నారు.తన 25వ ను తెలుగు నిర్మాతతో, తెలుగు దర్శకుడితో ప్లాన్ చేస్తున్నారు లారెన్స్. కోనేరు సత్యనారాయణ నిర్మాణంలో రమేష్ వర్మ దర్శకత్వంలో ఓ చేస్తున్నారు.యాక్షన్ ఎడ్వెంచరస్ థ్రిల్లర్గా రూపొందుతున్న ఈ మీద చాలా నమ్మకం పెట్టుకున్నారు లారెన్స్.

# భిన్న టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్



సాయి రోనక్, అమృత చౌదరి హీరో హీరోయిన్లుగా క్రాస్ వైర్ క్రియేషన్స్ పై కళ్యాణ్ చక్రవర్తి నిర్మాతగా, దర్శకుడిగా వస్తున్న సినిమా 'రివైండ్'. ఈనెల 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం శనివారం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ని ఘనంగా నిర్వహించింది.ఈ సందర్భంగా హీరోయిన్ అమృత చౌదరి మాట్లాడుతూ, 'బిగ్ స్క్రీన్ మీద నాకు ఇది ఫస్ట్ సినిమా. నాకే కాదు మా డైరెక్టర్, ఎడిటర్, సినిమాటోగ్రాఫర్ అందరికీ కూడా. కథ చాలా భిన్నంగా, ఫ్రెష్ స్క్రీన్ ప్లేతో సినిమా చాలా బాగుంటుంది. ఖచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకు లందరికీ నచ్చుతుంది అని ఆశిస్తున్నాను' అని తెలిపారు.'ఒక మంచి కంటెంట్ ఉన్న లైన్తో ఈ సినిమా చేశాం. తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఉంటే కచ్చితంగా సినిమాను ఆదరిస్తారు. ఆనమ్మకంతోనే ఈ సినిమా చేశాం. ప్రేక్షకులు అందరూ సినిమా చూసి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని హీరో సాయి రోనక్ అన్నారు.నిర్మాత, డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, 'టైం ట్రావెల్ మీద తీసిన లవ్, సై ఫై జోనర్ మూవీ. టైమ్ ట్రావెల్ మీద వచ్చిన సినిమాలు ఎప్పుడూ సక్సెస్ అవుతాయి. ఈ మూవీ స్క్రీన్ ప్లే చాలా బాగా వచ్చింది. మా ఈ టైం ట్రావెల్ మీద తీసిన రివైండ్ మూవీ కూడా ప్రేక్షకులు అందరినీ కచ్చితంగా మెప్పిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని చెప్పారు.

# ఆయన దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పిన చిరంజీవి, అల్లు అర్జున్



ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన ఏకైక కుమార్తె గాయత్రి (38) ఈ రోజు ఉదయం గుండెపోటుతో మరణించారు. పలువురు సినీ రంగ ప్రముఖులు, రాజకీయ నాయకులు రాజేంద్రప్రసాద్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రాజేంద్రప్రసాద్ కుమార్తె హఠాన్మరణం చెందిందన్న వినకూడని మాట వినడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఇంత బాధను నా మిత్రుడు ఎలా భరించగలడు? అనిపించింది. ఆ బిడ్డ చిన్న వయసులోనే ఈ లోకాన్ని వీడడం బాధాకరమన్నారు. రాజేంద్రప్రసాద్ వేదాంతిలా మాట్లాడుతుంటే ఎంతో వేదన కలిగింది. సగం జీవితం కూడా చూడని చిన్నవాళ్లు ఈ లోకాన్ని వదిలి వెళితే పెద్దవాళ్లకు కలిగే ఆ బాధ వర్ణనాతీతం. నా స్నేహితుడు రాజేంద్రప్రసాద్ ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని, మనందరినీ మళ్లీ నవ్వించాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు చిరంజీవి.రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి హఠాన్మరణం పట్ల అల్లు అర్జున్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ రోజు మధ్యాహ్నం కూకట్పల్లిలోని గాయత్రి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. తనకు నటుడిగా, వ్యక్తిగా ఎంతో ఆప్తులైన, అత్యంత ఇష్టుడైన రాజేంద్రప్రసాద్ గారికి ఇలాంటి కష్టం రావడం దురదృష్టకరమని, గాయత్రి మరణం చాలా విషాదకరమని అల్లు అర్జున్ తెలిపారు. గాయత్రి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. రాజేంద్రప్రసాద్ గారికి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు.



# 'ఆ సినిమా సెట్స్‌లో రోజూ ఏడ్చేదాన్ని.. వాళ్లు చెప్పేది అర్థమయ్యేది కాదు'.. హీరోయిన్ త్రిప్తి..

డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన యానిమల్ తో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది త్రిప్తి డిమ్రి. ఈ మూవీలో కనిపించింది తక్కువ సమయమే అయినప్పటికీ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది.ఇటీవలే బ్యాడ్ న్యూజ్ మూవీతో మరోసారి ప్రేక్షకులను అలరించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రిప్తి.. కెరీర్ ప్రారంభరోజులను గుర్తుచేసుకున్నారు.డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన యానిమల్ తో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది త్రిప్తి డిమ్రి. ఈ మూవీలో కనిపించింది తక్కువ సమయమే అయినప్పటికీ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇటీవలే బ్యాడ్ న్యూజ్ మూవీతో మరోసారి ప్రేక్షకులను అలరించింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రిప్తి.. కెరీర్ ప్రారంభరోజులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తనకు నటన గురించి ఏం తెలియదని.. లైలా మజ్ను సెట్ లో ప్రతిరోజూ ఏడ్చేదాన్ని అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి.అప్పటికీ నటనలో కనీసం ఓనమాలు కూడా నేర్చుకోలేదు. విభిన్నంగా ప్రయత్నించాలనుకున్నాను. తోటి నటీనటులతో కలిసి ప్రతీ సన్నివేశాన్ని చర్చించేదాన్ని. ఇండస్ట్రీకి రావడం అనేది సరైన నిర్ణయం తీసుకున్నానా అని ఎన్నోసార్లు ఆలోచించాను.లైలా మజ్ను షూటింగ్ సమయంలో సెట్స్ లో ప్రతిరోజూ ఏడ్చేదాన్ని. వాళ్లు చెప్పే బాష నాకు అర్థమయ్యేది కాదు. ఇంటికెళ్లి పాత్ర డైలాగులు ప్రాక్టీస్ చేసేదాన్ని అంటూ కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకుంది త్రిప్తి.ప్రస్తుతం ఈ బ్యూటీ మూడు చిత్రాల్లో నటిస్తుంది. అనీస్ బజ్మీ దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ ప్రదాన పాత్రలో నటిస్తున్న భూల్ భూలయ్యా 3 చిత్రంలో నటిస్తుంది. అలాగే ధడక్ 2 చిత్రంలో నటిస్తుంది ఈ అమ్మడు.

# బంగ్లాతో సిరీస్‌కు దూబే దూరం - తిలక్‌కు లక్కీ ఛాన్స్



బంగ్లాదేశ్తో టీ20 సిరీస్కు టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ శివమ్ దూబే దూరమయ్యాడు బంగ్లాదేశ్తో టీ20 సిరీస్కు టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ శివమ్ దూబే దూరమయ్యాడు. వెన్నునొప్పితో బాధపడుతున్న దూబే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. దూబే స్థానాన్ని తెలుగు కుర్రాడు తిలక్ వర్మ భర్తీ చేయనున్నాడు. ఈ మేరకు బీసీసీఐ ప్రకటించింది. ఇక తిలక్ ఆదివారం ఉదయం గ్వాలియర్లో టీమ్ఇండియాతో కలుస్తాడని బోర్డు పేర్కొంది. దీంతో బంగ్లాతో సిరీస్లో నితీశ్ రెడ్డితో సహా తెలుగు ప్లేయర్ల సంఖ్య రెండుకు చేరింది.టీ20 కెరీర్ యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ 2023 అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆగస్టులో వెస్టిండీస్తో జరిగిన టీ20 సిరీస్ లో తిలక్ ఆడాడు. అప్పట్నుంచి ఇప్పటిదాకా తిలక్ 16 టీ20ల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 15 ఇన్నింగ్స్లల్లో 139.42 స్ట్రైక్ రేట్తో 336 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతడి అత్యధిక స్కోర్ 55 పరుగులు.ఓపెనింగ్ జోడీ ఫిక్స్ ఈ సిరీస్కు కేవలం ఒకే స్పెషలిస్ట్ ఓపెనర్ను బీసీసీఐ ఎంపిక చేసింది. అది అభిషేక్ శర్మ. అయితే అభిషేక్తో పాటు వికెట్ కీపర్ సంజూ శాంసన్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చని మొదట్నుంచి ప్రచారం సాగింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ ఉత్కంఠకు తెరదించాడు. అందరూ అనుకున్నట్లుగానే అభిషేక్తోపాటు శాంసన్ ఓపెనర్గా రానున్నాడని సూర్య వెల్లడించాడు.షెడ్యూల్

| | | |
|---|---|---|
| తొలి టీ20 | అక్టోబర్ 06 | గ్వాలియర్ |
| రెండో టీ20 | అక్టోబర్ 09 | న్యూ ఢిల్లీ |
| మూడో టీ20 | అక్టోబర్ 12 | హైదరాబాద్ |

భారత్ జట్టు : సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, నితీష్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, జితేష్ శర్మ (వికెట్ కీపర్), అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రానా, మయాంక్ యాదవ్ బంగ్లా జట్టు: నజ్ముల్ హొస్సేన్ షాంటో (కెప్టెన్), తాంజిద్ హసన్ తమీమ్, పర్వేజ్ హుస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, మహ్మదుల్లా, లిట్టన్ కుమార్ దాస్, జాకర్ అలీ అనిక్, మెహిదీ హసన్ మిరాజ్, మెహదీ హసన్, రిషద్ హుస్సేన్, ముస్తాఫిజుర్ రహ్మాద్, తస్రీకిన్ అహ్మాద్, తస్రీకిన్ అహ్మాద్ , రకీబుల్ హసన్

# ఇరానీ కప్ ముంబయిదే

## 15వ సారి ట్రోఫీ కైవసం



2024 ఇరానీ టైటిల్ ముంబయి దక్కించుకుంది. టోర్నీలో భాగంగా రెస్టాఫ్ ఇండియా- ముంబయి మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.2024 ఇరానీ టైటిల్ ముంబయి దక్కించుకుంది. టోర్నీలో భాగంగా రెస్టాఫ్ ఇండియా- ముంబయి మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో తొలి ఇన్నింగ్స్లో 121 పరుగుల ఆధిక్యం సంపాదించిన ముంబయి విజేతగా నిలిచింది. ముంబయి తొలి ఇన్నింగ్స్లో 537 పరుగులు, రెండో ఇన్నింగ్స్లో 329 పరుగులు చేసింది. రెస్టాఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్లో 416 పరుగులు చేసింది. డబుల్ సెంచరీతో అదరగొట్టిన ముంబయి బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. కాగా, ఇరానీ కప్ను ముంబయి 15వ సారి కైవసం చేసుకోవడం విశేషం.ఐదో రోజు ఓవర్నైట్ స్కోర్ 153- 6తో ఆట కొనసాగించిన ముంబయి, 329- 8తో నిలిచింది. ముంబయి రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్లో తనుష్ కొటియన్ (114లి పరుగులు), పృథ్వీ షా (76 పరుగులు), మోహిత్(51లి పరుగులు) చేశారు. తనుష్- మోహిత్ జోడీ తొమ్మిదో వికెట్కు 151 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయితే, మ్యాచ్లో ఫలితం తేలే అవకాశం లేకపోవడం వల్ల డ్రా గా ముగిస్తున్నట్లు ప్రకటించారు. రెండో ఇన్నింగ్స్లో రెస్టాఫ్ ఇండియా బౌలర్ సరాంశ్ జైన్ 6 వికెట్లు దక్కించుకున్నాడు.అంతకుముందు తొలి ఇన్నింగ్స్లో ముంబయి 537 పరుగుల భారీ స్కోర్ సాధించింది. యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ (222లి పరుగులు) డబుల్ సెంచరీకి తోడు కెప్టెన్ అజింక్యా రహానె (97 పరుగులు), శ్రేయస్ అయ్యర్ (57 పరుగులు), తనుష్ కొటియన్ (64 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇక తొలి ఇన్నింగ్స్లో ముకేశ్ కుమార్ 5 వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన రెస్టాఫ్ ఇండియా 416 పరుగులకు ఆలౌటైంది. అభిమన్యు ఈశ్వరన్ (191 పరుగులు) త్రుటిలో డబుల్ సెంచరీ మిస్ అవ్వగా, ధ్రువ్ జురెల్ (93 పరుగులు) సెంచరీకి దగ్గరలో ఔటయ్యాడు. ఇషాన్ కిషన్ (38 పరుగులు) పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు.

## హైవోల్టేజ్ మ్యాచ్‌లో టీమ్ఇండియాదే డామినేషన్!




2024 మహిళల వరల్డ్కప్లో భారత్- పాకిస్థాన్ ఆక్టోబర్ 06న తలపడనున్నాయి.2024 మహిళల టీ20 వరల్డ్కప్లో టీమ్ఇండియా రెండో పోరుకు సిద్ధమైంది. భారత్ తన రెండో మ్యాచ్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్తో ఆదివారం (అక్టోబర్ 06) తలపడనుంది. ఈ ప్రతిష్ఠాత్మక పోరుకు దుబాయ్ స్టేడియం వేదిక కానుంది. అయితే తొలి మ్యాచ్లో కివీస్ చేతిలో భంగపడ్డ టీమ్ఇండియా, దాయాది దేశం పాక్ను ఓడించి టోర్నీలో కమ్బ్యాక్ ఇవ్వాలని భావిస్తోంది.ఈ హై వోల్టేజ్ మ్యాచ్లో టీమ్ఇండియా హాట్ ఫేవరెట్గా బరిలోకి దిగనుంది. కానీ, టోర్నీలో ఇప్పటికే బోణీ కొట్టిన పాకిస్థాన్ను తక్కువ అంచనా వేయలేం. బ్యాటింగ్లో ఆకట్టుకోకపోయినా, బౌలింగ్తో ఎటాక్ చేసి నెగ్గింది. శ్రీలంకతో మ్యాచ్లో కట్టుదిట్టమైన ఫీల్డింగ్, నాణ్యమైన బౌలింగ్తో విజయం సాధించింది. అదే జోష్లో టీమ్ఇండియాపై కూడా నెగ్గి సెమీస్ కు చేరువవ్వాలని పాక్ భావిస్తోంది. అటు సెమీస్ రేసులో ఉండాలంటే పాక్పై భారత్ తప్పక నెగ్గాల్సి ఉంటుంది.ఒత్తిడిలో భారత్! అయితే ఈ టోర్నీలో ఆడిన తొలి మ్యాచ్ లో టీమ్ఇండియా ఓటమి పాలైంది. కివీస్తో మ్యాచ్లో బ్యాటింగ్, బౌలింగ్లో తడబడింది. ఫలితంగా 58 పరుగుల తేడాతో ఓడింది. ఇకనైనా ఓపెనర్లు షఫాలీ వక్ పై భారత్ 7 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 108 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ 14.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీప్తి శర్మ, రేణుకా సింగ్ అద్భుత బౌలింగ్తో అదరగొట్టారు.




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
ఆదివారం 06 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# 'మోదీ కి అందిచనున్న బాలాపూర్ లడ్డూ'





**తుర్కయంజాల్/శాసనసభ :** బాలాపూర్ వినాయకుడి 2024 గణేష్ భగవానుడి లడ్డూ విజేత, బీజేపీ రాష్ట్ర నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలను శంకర్‌రెడ్డి లడ్డూను మంగళవారం రోజున ప్రధాని మోదీకి అందించనున్నారు. శనివారం సికింద్రాబాద్ నుంచి కొలను శంకర్‌రెడ్డి లడ్డూను తీసుకొని ఢిల్లీ బయలుదేరారు. ఈ సందర్భంగా కొలను శంకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, దేశ ప్రజల కోసం నిరంతరం పాటుపడుతున్న మోదీకి భగవంతుడు మరింత శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని దేవుడిని వేడుకుంటున్నామన్నారు. ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేషుడి లడ్డూను ప్రధాని మోదీకి ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఆ వినాయకుడి ఆశీస్సులతో, మోదీ నేతృత్వంలో దేశం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నామన్నారు. శంకర్‌రెడ్డి వెంట ఢిల్లీకి బయలుదేరినవారిలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారి ధారవత్ శ్రీనివాస్ నాయక్, గాజుల మధు, నీల రవినాయక్, చెవ్వ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మ.. ఏ నైవేద్యం సమర్పిస్తారు ?



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడపడుచులు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాల పేర్లతో జరుపుకునే బతుమ్మ పండుగ నాలుగో రోజు వచ్చేసింది.నాలుగో రోజు బతుకమ్మ 'నానేబియ్యం బతుకమ్మ'. ఈరోజు గౌరమ్మను తయారు చేసి, తంగేడును రకరకాల పూలతో అలంకరించి, వాయనంగా నానబెట్టిన బియ్యాన్ని బెల్లం లేదా చెక్కరతోకలిపి ముద్దలు చేసి పెడతారు. ఇది నాల్గవ రోజు నానేబియ్యం బతుకమ్మ ప్రత్యేకత. వీటిని పచ్చిపిండి ముద్దలు అని అంటారు. ఈ పచ్చిపిండి ముద్దులు అంటే అమ్మకు ఎంతో ఇష్టం. అందుకే నానబెట్టిన బియ్యంతో చేసిన వస్తువులను అమ్మకు సమర్పించారు.ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే బతుకమ్మ సంబరాలు చివరి రోజు అంటే సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులూ ఆడబిడ్డలు తంగేడు, గునుగు, కట్ల, బీర, గుమ్మడి, బంతి, చామంతి వంటి పూలతో బతుకమ్మను పేర్చి పండుగ జరుపుకుంటారు. బతుకమ్మను ఆటలు ఆడుతూ.. తెలంగాణ జానపద నృత్యాలు, పాటలు పాడుతూ ఆనందాలతో జరుపుకుంటారు. దశమి నవరాత్రుల ముందు రోజు ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలు అట్టహాసంగా జరుపుకుంటున్నారు. అక్కాచెల్లెళ్లంతా ఒకచోట చేరి ఆడిపాడుతూ పండుగను ఘనంగా జరుపుకుంటారు. వారి పాటలతో గౌరమ్మను కొలుస్తారు. తమ కష్టాలు చెప్పుకుంటారు. గౌరమ్మ ఆశీస్సులు తీసుకురావాలన్నారు.

# శంషాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాలి

## - రాష్ట్ర ఐ.టి పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి డి. శ్రీధర్ బాబు.

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, అక్టోబర్5 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** శనివారం శంషాబాద్ పట్టణంలో నూతనంగా దాదాపు 6 కోట్ల వ్యయంతో నిర్మించిన పురపాలక సంఘ కార్యాలయ భవనమును రాష్ట్ర ఐ.టి.,పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజానీకానికి మెరుగైన జీవన శైలి అందిస్తామని, చదువుకున్న పిల్లలకు రాబోయే కాలంలో స్కిల్ యూనివర్సిటీ ద్వారా వారి నైపుణ్యాన్ని బట్టి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మహిళలకు మెప్మాతోపాటు ఇతర గ్రూప్ లకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు వారికి స్థలం కూడా ప్రభుత్వమే కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న వారికి ప్రత్యామ్నాయంగా ఇండ్లు ఇప్పించడంతో పాటు వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని,మూసీ ప్రక్షాళనకు అందరూ కృషి చేయాలని, ఈ మూసీ నదిలో స్వచ్ఛమైన నీరు ప్రవహించే విధంగా, మూసీ ఇరువైపులా సుందరికరణంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. 11 నెలల్లో మున్సిపల్ కార్యాలయ నూతన భవనం నిర్మించిన కార్యాలయ భవనమును తానే ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ బండి గోపాల్ యాదవ్, టీయూఎఫ్ఐసి ఛైర్మన్ చల్లా నరసింహ్మా రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, ఆర్డీఓ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# మునుగోడులో ఘనంగా కాక వెంకటస్వామి జయంతి వేడుకలు.



**చండూర్ అక్టోబర్ 05(శాసనసభ):** మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో పేదల పక్షపాతి బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి కాక వెంకటస్వామి 95 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కాక చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు..ఆయన సేవలను కొనియాడారు...బడుగు బలహీనవర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాక అని అన్నారు.కార్మిక ఉద్యమాల్లో ఆయన ప్రత్యక్షంగా పోరాటం చేశారని,కాక అందరివాడు అని తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి కాక అన్నారు.

## అనిక్ స్టూడియో ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఆదిభట్ల, అక్టోబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఆదిభట్ల మున్సిపాలిటీలోని టిసిఎస్ పక్కన అనీక్ స్టూడియో సెలూన్ ను వైస్ చైర్మన్ కె.యాదగిరితో కలసి ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డం అంజిరెడ్డి, కాట బాలశౌరి, ప్రదీప్ రెడ్డి, ఫ్రాంచైజీ ప్రతినిధులు ఈ బ్రాంచ్ ప్రొపరేటర్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరిపంట పొలాల పరిశీలన కంప సాగర్ వ్యవసాయ శాస్త్రవేత్త లు



**చింతపల్లి, అక్టోబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మండల పరిధిలోని చింతపల్లి గ్రామానికి చెందిన రైతు కడారి వెంకటయ్య, కేతావత్ సోమ్లనాయక్ గత నెల 15 రోజుల క్రితం వేసిన వరిచేను 45 రోజులకే పొట్టకు వచ్చింది. శనివారం కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగర్ శాస్త్రవేత్తలు డాక్టర్ కే చంద్రశేఖర్, జీ.శివప్రసాద్ లు ఆ రైతుల పంటచేలను సందర్శించి పరిశీలన చేశారు. అనంతరం పరిశోధన నివేదికను జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రావణ కుమారి, వ్యవసాయ శాఖ ఏఈవోలు ఏ. నరసింహ్మా,ఎస్ మధు, ఏం మౌనిక, కార్తీక్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఆదిభట్ల, అక్టోబర్5 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఆదిభట్ల మున్సిపల్ నిధుల నుండి పలుఅభివృద్ధి పనులను ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ రెడ్డి మర్రి నిరంజన్ రెడ్డి. 28 లక్షల రూపాయలతో వాటర్ పైప్ లైన్,సిసి రోడ్డు పనులు శనివారం ప్రారంభించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూర్, కొంగరకలాన్ లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు.11వ వార్డు బొంగులూరులో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, 3 లక్షల రూపాయలతో వాటర్ పైప్ లైన్, కొంగరకలాన్ 8వ వార్డులో 15 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి సాయశక్తులా పనిచేస్తానని ఆదిభట్ల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని, అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, కౌన్సిలర్లు మర్రి అర్చన రామ్ రెడ్డి, గోపగల్ల మహేందర్, స్థానిక నాయకులు పైళ్ల శ్రీనివాసరెడ్డి, కృష్ణ, లింగారెడ్డి, రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, రమేష్ గౌడ్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంకణాల దశరధమ్మ మృతి బాధాకరం

## - మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి.



**చింతపల్లి, అక్టోబర్ 5 శాసనసభ ని ప్రతినిధి :** బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి మాతృమూర్తి కంకణాల దశరధమ్మ మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కుటుంబాన్ని వారు పరామర్శించి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘు మా రెడ్డి , జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి, చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాస భాస్కర్ ,మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎంఎ సిరాజ్ ఖాన్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, ఎడుదొడ్ల రవీందర్ రెడ్డి,మండలంలోని వివిధ పార్టీల నాయకులు తదితరులు వారి అంత్యక్రియలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయుసి



**దేవరకొండ అక్టోబర్ 05 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ అన్నారు శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కీ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా.. ఆమె మాట్లాడుతూ..రిటైర్మెంట్ టీచర్స్ కీ రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలి అన్నారు,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిపేస్టోలో పెట్టిన విదంగా కనీస వేతనం పెద్దఎనిమిది వేలు ఇవ్వాలి ప్రతీ నేల రెండోవారంలో జీతాలు చెల్లించాలి,బిఎల్వో అదనపు విధులు రద్దు చేయాలి,ఎన్ హెచ్ టి సి, పోషన్ ట్రాకర్ రెండు యాప్ లను ఒకటిగా రూపొందించాలి నాణ్యమైన 5 జి పొన్లను ఇవ్వాలి, సమ్మెకాలపు ఇరవై నాలుగు రోజుల వేతనం ఇవ్వాలి,అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులకు మెనూ చార్జీలు పెంచాలి నాణ్యమైన సరుకులు అద్దె భవనాల కిరాయిలు, అడ్వాన్స్ ఇవ్వాలన్నారు అంగన్వాడీ టీచర్స్, ఆయాలకు ఈసిఎఫ్,ఈఎఫ్ఐ కల్పించాలి, అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు గ్రాట్యూటీ అమలు చేయాలి, ప్రమాద బీమా పది లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు,తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లలో నర్సరీ నుండి మూడోవ తరగతి వరకు ప్రవేశ పెట్టాలని ప్రకటించారు కావున ప్రభుత్వం అర్హత ఉన్న టీచర్స్ కీ డిఈడి శిక్షణ ఇప్పించి పదోన్నతి కల్పించాలని కోరారు.

## త్వరలో భూమాత పథకం



**హైదరాబాద్/శాసన సభ :** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లో లోపాలను సరిదిద్దే పనిలో ఉన్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ధరణి స్థానంలో భూమత పథకాన్ని తీసుకురానున్నామని చెప్పారు. సామాన్యుల జీవితాలతో ధరణి చెలగాటం అడిందని ఆయన తెలిపారు. అందరి అభిప్రాయాల మేరకూ ధరణితో మార్పులు, చేర్పులూ చేస్తామని ఆయన తెలిపారు. కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందిస్తున్నాని ఆయన చెప్పారు. ఈ నెలాఖరికి పేదలకు 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నట్టు ఆయన వివరించారు.

శాసనసభ
ఆదివారం 06 అక్టోబర్ - 2024

# వెంకటస్వామి (కాక) జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన మునుగోడు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి







**చండూర్ అక్టోబర్ 05 (శాసనసభ న్యూస్) :** మాజీ కేంద్ర మంత్రి,కార్మిక నేత గుడిసెల (కాక )వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ మీద కాక విగ్రహానికి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ( కాక) వెంకట స్వామి పేదలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలు పూర్తిగా నిర్మూల చేస్తే వెదిరే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి 5 లక్షలు సొంతంగా ఇస్తాం

## ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మెఘారెడ్డి

**చండూర్ అక్టోబర్ 5 (శాసనసభ న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలోని అన్ని, గ్రామాలలో పూర్తిగా మద్యం దుకాణాలు నిర్మూలన చేస్తే ఆ గ్రామ పంచాయతీ అభివృద్ధికి రూ. 10లక్షలు నిధులు కేటాయిస్తామని, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ఎమ్మెల్యేను స్ఫూర్తిగా తీసుకోని, మునుగోడు మండలం పరిధిలో కొంపల్లి గ్రామంలో మద్యం పూర్తిగా నిర్మూలన చేస్తే వేదిరే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5లక్షల రూపాయలు సొంతంగా ఇస్తామని ప్రకటించిన ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘారెడ్డి. ఈ కార్యక్రమంలో,



మండలం నాయకులు, గ్రామ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం.

- రామలింగేశ్వర ఆలయంలో దుర్గామాతకు విశేష పూజలు
- రుద్ర హెూమంలో పాల్గొన్న ఊరె లక్ష్మణ్ దంపతులు
- ఘనంగా అన్నదాన ప్రసాద వితరణ





**చింతపల్లి,అక్టోబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చింతపల్లి మండలంలో పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన మండపాలలో శనివారం గాయత్రీ దేవిగా అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ దంపతులు రుద్ర హెూమం నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలోని శివాలయం వద్ద, తీదేడులోని రామాలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. రాత్రి సమయంలో కోలాట భజనలు భక్తి సాంస్కృతి కార్యక్రమాలు ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఆయా అమ్మవారి మండపాల వద్ద భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్, రామిని నగేష్, మద్దెల కృష్ణ గౌడ్, ఊరే యాదయ్య,పోలిశెట్టి సత్యనారాయణ,సురేష్, కొడిచర్ల శేఖర్, రత్నాల వేణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంగ్లిస్ట్ హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు

## - 3వ రోజు ముద్ద పప్పు బతుకమ్మ సంబరాలు





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం ఆంగ్లిస్ట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఫౌండర్ చెన్నయ్య ఆధ్వర్యంలో అంగీస్ట్ స్కూల్ లో మూడవ రోజు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాలలో ప్రతిఒక్కరు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతిసారి చాలా ఘనంగా నిర్వహిస్తున్నటువంటి స్కూల్ కరెస్పాండెంట్ నీలా భాను బాబు గౌడ్ ఆధ్వర్యంలో ఎంతో చక్కగా విద్యార్థులు రంగు రంగు పూలతో బతుకమ్మలని తయారు చేయడం జరిగింది. కేవలం చదువుకి మాత్రం అంకితం కాకుండా కల్చరల్ యాక్టివిటీస్ లో కూడా ముందుండాలని కరస్పాండెంట్ నీలా భాను బాబు గౌడ్ ఫౌండర్ చెన్నయ్య తెలియజేశారు.

# బతుకమ్మ పండుగకు తంగేడు పువ్వులకు సంబంధం ఏమిటి?



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు అతి పెద్ద పండగ బతుకమ్మా.. ఈ బతుకమ్మా పండుగకు రాష్ట్రమంతా సందడిగా ఉంటుంది. ప్రతి ఇంట్లో బతుకమ్మలు రంగు రంగు పూలతో గుభాళిస్తాయి. ఆటపాటలతో బతుకమ్మను ఆడబిడ్డాలు కొలుచుకుంటూ తమ కుటుంబాలను చల్లగా చూడమ్మా అని దీవించమని వేడుకునేదే ఈ బతుకమమ్మ పండుగ.. తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రానికే ఈ బతుకమ్మ పండుగ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మొత్తం తొమ్మిది రోజుల పాటు.. తెలంగాణ ఆడబిడ్డలు తొమ్మిది పేర్లతో బతుకమ్మను పూజిస్తారు. ఈ బతుకమ్మను పేర్చటంలో తంగేడు పూలు వెరీ వెరీ స్పెషల్.. పసుపు రంగులో చూడగానే ఆకర్షణగా కనిపిస్తుంది. అయితే, బతుకమ్మ పండుగ వెనుక చాలా కథలు వెలుగులో ఉన్నాయి. అలా తిరిగి తిరిగి ఓ చోట కూర్చొని చెల్లెలి గురించి మాట్లాడుకుంటూ.. బాధపడుతుంటే. అది విన్న వారి చెల్లెలు.. అన్నదమ్ములు తన కోసం పడుతున్న బాధల్ని చూడలేని ఆ చెల్లెలు తంగేడు మొక్క రూపంలో తన మరణం గురించి వారికి చెప్పింది.. అప్పుడు ఆ అన్నలు చెల్లెలికి ఏం కావాలో కోరుకొమ్మని అడుగగా ఈ తంగేడు పూలలో తనను చూసుకోమని, ప్రతి ఏటా బతుకమ్మ పేరుతో పండగ చేయమని చెప్పిందట.. అలా ఈ బతుకమ్మ పండుగ ప్రారంభమైంది అనే నానుడి ఉంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**చండూర్ అక్టోబర్ 5 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలం జక్కలవారిగూడెం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కలి మల్లేష్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, వారితోపాటు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, జక్కలి శీను, బీసం విజయ్ కుమార్, జక్కల శంకర్ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జెగిని లింగారెడ్డి మృతి బాధాకరం

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి



**చండూర్ అక్టోబర్ 05 (శాసనసభ న్యూస్):** మునుగోడు మండలం పరిధిలో ఇప్పర్తి గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జావిని లింగారెడ్డి మృతి చెందడం జరిగింది. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెగిని లింగారెడ్డి మృతి చాలా బాధాకరమని అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నానని వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సాన-ుభూతి తెలియజేస్తున్నానని కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు మృత దేహానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన

### - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చండూర్ అక్టోబర్ 5 ( శాసనసభ న్యూస్):** చౌటుప్పల్ మండలం పరిధిలో రెడ్డి బావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకుడు నందగిరి బాలరాజు అనారోగ్యం తో ఈరోజు ఉదయం తుది శ్వాస విడిచారు, కావున ఆయన మృతదేహనికి పూలమాలలు వేసి, కాంగ్రెస్ జెండా కప్పి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడా సానుభూతి తెలిపిన చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి. వారితోపాటు మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేష్, మాజీ సర్పంచ్లు నందగరి శ్యామ్,ఆవుల మల్లయ్య, వెంకటేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**దేవరకొండ అక్టోబర్ 05 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కొంద్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ కుమారుడు కొంద్రా సుజీత్ తాటికోల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించి,హెూటల్ యజమాని సుజీత్ కు శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం హెూటల్ యజమాని శ్రీశైలం యాదవ్, సుజీత్ ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా (కాక) వెంకటస్వామి జయంతి వేడుకలు

**చండూర్ అక్టోబర్ 5 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ ఆఫీస్ నందు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి, కార్మిక ఉద్యమం లో ప్రత్యక్షంగా పోరాడారని, తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి కాక అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, మంచుకొండ సంజయ్, మున్సిపల్ మేనేజర్ అరుణా కుమారి,ఇ.ఇ.అరవింద్ రెడ్డి, ఆఫీస్ స్టాప్ , తదితరులు పాల్గొన్నారు.






**చింతపల్లి, అక్టోబర్ 5 శాసనసభ ప్రతినిధి :** చింతపల్లి లో ఆంజనేయస్వామి సన్నిధానం నిర్మాణం కోసం శనివారం హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులు భూమి పూజ చేయడం జరిగింది. హనుమాన్ భక్తులందరూ సన్నిదాన నిర్మాణానికి కృషి చేసి సమయం ఇచ్చి పనిచేయాలని కమిటీ తెలియజేయడం జరిగింది. చింతపల్లి మండలంలో హనుమాన్ మాల ప్రతి సంవత్సరం ధరించి వందలాదిమంది హిందూ ధర్మాన్ని కాపాడుతూ ధర్మ పరిరక్షణ కోసం పాటుపడుతున్నారని ఇక ముందు ముందు ఈ ఆలయం నిర్మాణం పనులు సజావుగా సాగి ప్రతి ఒక్కరి సహకారం దేవాలయ నిర్మాణంలో ఉండాలని వారు కోరారు. హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ఎవరైనా దాతలు విరాళం ఇవ్వదలచుకుంటే కమిటీని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**చింతపల్లి, అక్టోబర్ 5 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని ఆలుకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ధనరాజ్ పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండలం కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు నవరాత్రి ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా కళాశాలలో విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఎంత ఉత్సాహంగా విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడారు.తెలంగాణలో ప్రతి ఇంట ఆడపడుచులు మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా బతుకమ్మలను పేర్చి తొమ్మిది రోజులు ఉత్సవ కార్యక్రమాలు జరుపుకోవడం మన సంస్కృతి అని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## డీజేల వినియోగం పై నిషేధం

### ఘట్టుప్పల్ ఎస్.ఐ. జి.వెంకట్ రెడ్డి.



**చండూర్ అక్టోబర్ 5 (శాసనసభ న్యూస్) :** నల్గొండ జిల్లాలో ఈ నెల 14 వరకు కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాలలో ఉపయోగించే డిజేలతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎడిటింగ్ సిస్టమ్ ల వినియోగం పై నిషేధం విధిస్తూన్నట్లు జిల్ల ఘట్టుప్పల్ సబ్ ఇన్ స్పెక్టర్ ఎన్.వెంకన్న తెలిపారు. శనివారం శాసన సభ ప్రతి నిధి తో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై ప్రభావాలు పడుతున్న కారణంగా.. నిషేధించడం జరిగిందన్నారు. అలాగే ఎలాంటి పరిస్థితుల్లోనూ అధిక శబ్దం కలిగించే డిజే లను వినియోగించ రాదన్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన తెలంగాణ శాసనసభ
తెలుగు దిన పత్రికలో ఈ ప్రాంతాల్లో వార్తలు
సేకరించడానికి విలేకరులు కావలెను.
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు
నల్గొండ జిల్లాలో ఖాళీగా ఉన్న డేట్ లైన్లు
నల్గొండ జిల్లా: చందంపేట, డిండి, పి.ఏ.పల్లి, నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు, చండూర్, మునుగోడు, హాలియా, పెదవూర, నిడుమనూరు, నల్గొండ, కనగల్, మిర్యాలగూడ, త్రిపురారం, కట్టంగూర్, తిప్పర్తి, నకిరేకల్ తదితర ప్రాంతలలో పనిచేయుటకు ఆసక్తిగల వారు క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించండి.
తెలంగాణ శాసనసభ దినపత్రిక నెట్‌వర్క్ ఇంచార్జ్ వెంకటేశ్
సెల్: 9949360937,9100900931